సూర్య
www.suryaa.com
16వ వసంతంలోకి
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం 24 నవంబర్ 2022 పేజీలు 12

# గృహనిర్మాణ బకాయిలు హుళక్కేనా?



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. గతం ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిద దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిద కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన

మిగతా 2వ పేజీ లో...

# జిల్లా వ్యాప్తంగా ఏడు లక్షల మొక్కలు

నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )జిల్లా వ్యాప్తంగా 7 లక్షల మొక్కలను నాటినట్లు జిల్లా కలెక్టర్ కే వి ఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నెల్లూరు నగర శివారులోని పొదలకూరు మార్గంలో గల నగరవనంలో అటవి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు మొక్కలు నాటారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో జిల్లా కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారుఅనంతరం జిల్లా కలెక్టర్ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పార్వతి పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారుమహిళా అధికారులు అందరూ కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ముమ్మరంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 12.10 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో 7 లక్షలు మొక్కలు నాటడం జరిగిందన్నారు. మిగతా లక్ష్యాన్ని కూడా అధికారులందరూ సమన్వయంతో కృషిచేసి పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ రొనంకి కూర్మానాథ్, మునిసిపల్ కమిషనర్ డి హరిత, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, సహాయ కలెక్టర్ విద్యాధరి, డిఆర్ఓ శవెంకటనారాయణమ్మ, డిఎఫ్ఓ చంద్రశేఖర్, శ్రీనివాసులు పలువురు జిల్లా అధికారులు ఆర్డీవోలు పాల్గొన్నారు.





# విధేశీ పర్యటనకు వెళ్ళనున్న కట్టా సుధాకర్ రెడ్డిని ఆశీర్వదించిన మంత్రి పెద్దిరెడ్డి

తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్‌విధేశీ పర్యటన (అమెరికా )కు వెళ్ళనున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డిని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. బుధవారం కట్టా సుధాకర్ రెడ్డి తిరుపతిలోని మంత్రి పెద్దిరెడ్డి నివాసం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా తాను అమెరికాకు వెళుతున్నట్లు మంత్రికి వివరించారు. దీనితో మంత్రి పెద్దిరెడ్డి అమెరికాకు వెళుతున్న కట్టా సుధాకర్ రెడ్డి విజయవంతంగా అమెరికా పర్యటన పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు గ్రామ పంచాయితీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీ రూపంలో మంత్రి పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డికి అందజేయడం జరిగింది. అదేవిధంగా సుధాకర్ రెడ్డి మానస పుత్రిక అయిన వైయస్సార్ స్మృతి వనం త్వరలో పూర్తి చేసి స్వర్గంలో ఉన్న వైయస్సార్ కి అంకితం చేయాలని దీని అభివృద్ధికి తన శాయశక్తులు ప్రయత్నం చేస్తున్నానని దానికి మీ సహకారం పూర్తిగా కావాలని మంత్రిని కోరారు. అనంతరం పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మీ ప్రాంతంలో ఏ సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావడం నీ హక్కుని వాటిని నెరవేర్చడం నా బాధ్యత అని ఆయన అన్నారు. అనంతరం తిరుపతి పార్లమెంటు ఎంపీ గురుమూర్తిని కలవడం









జరిగింది వైయస్సార్ స్మృతి వనం నిర్మాణానికి తమ వంతు కృషిచేసి ఎంపీ నిధుల ద్వారా నిర్మాణం జరిగే విధంగా సహకరించాలని ఆయనను కోరడం జరిగింది. దానికి ఎంపీ గురుమూర్తి తప్పకుండా నా సహకారం ఉంటాదని ఆయన మాట ఇవ్వడం జరిగిందని కట్టా సుధాకర్ రెడ్డి తెలియచేశారు వీరి వెంట నాయుడుపేట మాజీ వైస్ ఎంపిపి నల్లు కస్తూరయ్య, ఓజిలి మాజీ జెడ్పిటిసి సభ్యులు ముమ్మడి సుబ్బారావు ఉన్నారు.

# గృహనిర్మాణ బకాయిలు హుళక్కేనా?

పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## చెరువు వేలం పాటను పంచాయతీ పరిధిలో

## నిర్వహించాలి సర్పంచ్ కదిరి లలితమ్మ



ఓజిలి సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వెంకటరెడ్డి పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న విజయ నెల్లూరు చెరువు వేలం పాటను పంచాయతీ పరిధిలోనే నిర్వహించాలని పంచాయతీ సర్పంచ్ కదిరి లలితమ్మ ఓజిలి మండల పరిషత్ అధికారులకు బుధవారం వినతిపత్రం అందజేశారు. వెంకట్ రెడ్డి పాలెం పంచాయతీలో అంతర్భాగమైన విజయ నెల్లూరు చెరువుకు ఈనెల 24వ తేదీన కొండవెల్లిపాడు గ్రామంలో వేలంపాట నిర్వహించడం సరికాదని ఈ వేలంపాటను వాయిదా వేయాలని బుధవారం సర్పంచ్ కదిరి లలితమ్మ మండల పరిషత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వెంకట్ రెడ్డి పాలెం పంచాయితీ పరిధిలో వేలం పాట వేయవలసిన చెరువులో తోపాటు విజయ నెల్లూరు చెరువును కూడా వేలంపాట వేయవలసిందిగా విలేకరుల ద్వారా కోరారు పంచాయతీ పరిధిలో ఉండడంవల్ల వేలంపాటను వెంకటరెడ్డి పాలెం చెరువును సచివాలయం నందు నిలవంచవలసిందిగా వెంకటరెడ్డి పాలెం సర్పంచ్ కదిలి లలితమ్మ కోరారు ముఖ్యంగా విజయ నెల్లూరు చెరువును ఆయకట్టుదారులు చెరువు వేలంపాటను వాయిదా వేయవలసిందిగా ఇంచార్జ్ ఓ పి ఆర్డి సిరాజును కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు బట్ట పృద్వి కృష్ణ యాదవ్ బట్ట అనిల్ యాదవ్ గ్రామ ప్రజలు ఉన్నారు

## బహిరంగ ప్రదేశాలలో

## మద్యం సేవిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ సుమన్



.. మేజర్ సూర్య న్యూస్ : దగదర్తి మండలంలో దగదర్తి, చెన్నూరు మద్యం పరిసరాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠినచర్యలు తీసుకొంటామని దగదర్తి ఎస్ఐ సుమన్ బుధవారం హెచ్చరిక జారీ చేసారు. కూల్‌డ్రిరక్ షాపుల యజమానులు మద్యపాన ప్రియులను చేరతీసి మద్యం సేవించేలా ప్రోత్సహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరికజారీ చేసారు. దగదర్తి మండలంలో అనధికార మద్యం విక్రయాలు, ఎవరైనా విక్రయిస్తుంటే తమ దృష్టికి తీసుకొని వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎస్ఐ రాకతో చెన్నూరులో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న మందుబాబులు పరారవడం విశేషం.

## అయ్యప్ప లకు బిక్ష కార్యక్రమం నిర్వహించిన..

## గురు స్వామి రామచంద్రారెడ్డి



జలదంకి, సూర్య మేజర్ న్యూస్ :-జలదంకి గ్రామంలోని శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప భక్తులకు బుధవారం మధ్యాహ్నం మరియు సాయంత్రం బిక్ష కార్యక్రమాన్ని జలదంకి గురుస్వామి పద్మావతి కళ్యాణ మండపం యజమాని సురె రామచంద్రారెడ్డి అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు ముందుగా ఆలయంలో గణపతికి,అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా స్వాములు బిక్షను ఆరగించి, బిక్ష ఏర్పాటు చేసిన పద్మావతి కళ్యాణ మండపం యజమాని గురుస్వామి సురె రామచంద్రారెడ్డి స్వామి కుటుంబాన్ని స్వాములు అన్నదాత సుఖీభవ అంటూదీవించారు.

# సూళ్లూరుపేట ఆర్బికేలను పరిశీలించిన ఏ డి ఏ ధనంజయ రెడ్డి

## రైతులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని

## తెలియజేసిన ఎ డి ఎ



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మేజర్ న్యూస్ సూళ్లూరుపేట వ్యవసాయ డివిజన్ పరిధిలోని సులూరుపేట తడ దొరవారిసత్రం మండలాల్లో ఉన్న ఆర్బికేలను తిరుపతి జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి వచ్చిన ఎ డి ఎ ధనంజయ రెడ్డి అన్ని ఆర్బికేలను పరిశీలించడం జరిగింది. సొసైటీలో 14 మెట్రిక్ టన్నులు ఎరువులు మన క్రోమోర్ నందు 14 మెట్రిక్ టన్నులు మరియు మంగళం పాడు ఉచ్చూరు ఏకోల్లు మరియు కడపత్ర లలో మరో పదమూడు మెట్రిక్ టన్నుల ఎరువులను బుదవారం నిలువ చేసినట్టు తరపతి జిల్లా కేంద్రం నుండి వచ్చిన ఏ డీ ఏ ధనంజయ రెడ్డి మరియు సూళ్లూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు చల్లా నాగరాజు తెలియజేయడం జరిగింది. తిరుపతి నుండి విచ్చేసిన ధనంజయ రెడ్డి మన్నే ముత్తురు నందు గల రైతులతో మాట్లాడగా వారు పంట కాలం మొత్తానికి ఎరువులు కొనుగోలు చేస్తున్నట్లు తెలియజేసారు.అందుకు వారు ప్రస్తుత అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని పంటకాలం పూర్తి వరకు ఇప్పుడే ఎరువులు కొనుగోలు చేయకూడదని మీ ఇండ్ల వద్ద నిల్వ ఉంచ కూడదని దానివల్ల ఎరువుల కొరత ఏర్పడుతుందని తెలిపారు. అంతే కాక ప్రస్తుతం ఎరువులు అవసరమైనటువంటి రైతులకు ఎరువులు దొరకవని దగ్గుతుందని కనక రైతులు అర్థం చేసుకొని ప్రస్తుతం అవసరం మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని తెలియజేశారు. ఐపీఎల్ గుళికలు కూడా ముందస్తుగా తెప్పించి నిల్వ ఉంచడం జరుగుతుందని అయితే రైతులు తమతో సహకరించి ప్రస్తుతం అవసరమైన మేరకే ఈ దశలో పైరులకు వేయవలసిన ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు ప్రైవేట్ డీలర్ల వద్ద కూడా నిల్వ ఉంచడం జరిగిందని అవసరం అయినప్పుడు ప్రైవేట్ డీలర్ల వద్ద కూడా కొనుగోలు చేసే అంత ఎరువులను నిల్వ చేయడం జరిగిందని కనుక రైతులు ఆందోళన చెందకుండా తమతో సహకరించవలసినదిగా వారు కోరారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట వ్యవసాయ అధికారిని నందిమండలం కవిత రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## గాంధీనగర్ మురికి వదిలించండి సారూ!



గూడూరు, మేజర్‌న్యూస్‌గూడూరు పట్టణశివారు ప్రాంతమైన గాంధీనగర్‌లో వర్షాలు వస్తే ప్రజలు పడుతున్న అవస్థలు తొలగించాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు. అల్పపీడన ప్రభావంతో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడూరు రెండవ పట్టణ పరిధిలోని గాంధీ నగర్‌లో తూర్పు పడమర వైపు రోడ్డు మార్జిన్‌లో మున్సిపల్, రెవిన్యూ, ఆర్ అండ్ బి, పంచాయిరాజ్‌కి స్థలాలను కొందరు కబ్జాదారులు ఆక్రమణతో ఈ అవస్థలు వస్తున్నట్లు వాపోతున్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలు తమ ఇష్టారాజ్యంగా కొనుగోలు చేసి అక్రమ కట్టడాలు కట్టినట్లు ఆరోపిస్తున్నారు. వ్యాపార దుకాణాలు, బారి భవనాలు కట్టినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. ఇళ్లల్లోని మురికి నీరు పారుదలకి కురిసిన వర్షాలకు గాంధీనగర్‌లో కొంతమంది ఇళ్లల్లోకి వర్షపు నీరు వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినా నామమాత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నట్లు పేర్కొంటున్నారు. ఇందిరమ్మ గృహాల వద్ద నుంచి క్రిస్టియన్ సమాధుల వరకు రోడ్డు ఇరువైపులా మురికి కాలువలు సైతం ఆక్రమించి వర్షపు నీరు మురికి నీరుపారుదల లేకుండా ఆక్రమించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇందిరమ్మ గృహాలు వద్ద నుంచి తూర్పు పడమర వైపున రోడ్డు మార్జిన్ లో ఆక్రమణ తొలగించకుండా వదిలేసినందున నేడు చిన్నపాటి వర్షానికి ఇళ్లల్లోకి నీరు చేరుతుందని అధికారులు తక్షణం చర్యలు తీసుకుని మురికి కాలువలపై కబ్జాలు తొలగించాల్సిందిగా గాంధీనగర్ ప్రజలు వేడుకుంటున్నారు.

## ప్రపంచానికి దైవాంశ

## సంభూతుడు సత్యసాయి.



నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్.ప్రపంచ మానవాళిని శాంతి, ప్రేమ ,భక్తి మార్గాలలో నడిపించిన భగవాన్ సత్యసాయి. ప్రపంచానికి దైవాంశ సంభూతుడని, రైల్వే డిఎస్పి మల్లికార్జున రావు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని శ్రీ రేబాల లక్ష్మీ నర్సారెడ్డి స్మారక భవనం (టౌన్ హాల్) నందు పుట్టపర్తి సత్యసాయి 97 వ జయంతి ఘనంగా జరిగాయి. ముందుగా సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా స్మరించుకున్నారు.

## వైకాపా సభకి వచ్చిన మహిళల చున్నీలు

## తొలగించమనడం గర్హనీయం

## మహిళల ఆత్మ అభిమానానికి భంగపాటు

## తెలుగింటి ఆడపడుచులకు ఘోర అవమానం

## అభద్రతాభావంలో వైకాపా ప్రభుత్వం

## కోట మండల తెలుగు మహిళా

## అధ్యక్షురాలు తూపిలి గీతావాణి



కోట మేజర్ న్యూస్ నర్సాపురంలో నిర్వహించిన వైకాపా సభకు వచ్చిన మహిళలు ధరించిన చున్నీలను పోలీసుల ద్వారా తొలగించడం గర్హనీయమని కోట మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తూపిలి గీతావాణి ఆవేదన వ్యక్తం చేశారు. కోటలో మాట్లాడుతూ నర్సాపురంలో నిర్వహించిన వైకాపా సభకు హాజరయ్యేందుకు తీసుకురాబడిన మహిళలు ధరించిన నల్ల చున్నీలను ముస్లిం మహిళలు ధరించిన బురఖాలను తొలగిస్తేనే సభా ప్రాంగణంలోనికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడం మహిళలను అవమానించడమేనన్నారు. ఇది తెలుగు ఆడపడుచులకు జరిగిన ఘోర అవమానమని పేర్కొన్నారు.రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 40 నెలల కాలంలో మహిళలపై ఆగాయిత్యాలు, అత్యాచారాలు దాడులు దుర్మార్గాలు వేలాదిగా జరుగుతున్నా వైకాపా ప్రభుత్వ పెద్దలు తగిన విధంగా స్పందించడం లేదన్నారు. మహిళల ఆత్మా భిమానానికి ఆత్మగౌరవానికి చిహ్నంగా ధరించే వస్త్రంలో భాగమైన నల్ల చున్నీలను ముస్లిం మహిళలు ధరించే నల్ల బురకాలను తొలగించాలని షరతు విధించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.తాము నిర్వహించే సభలో నిరసన తెలియజేస్తారని భయంతో నల్ల చున్నీలను ధరించిన మహిళల చున్నీలను, బురఖా ధరించిన మహిళల బురకాలను, వర్షం వస్తుందేమో అని ముందస్తుగా మహిళలు తెచ్చుకున్న నల్లగొడుగులను స్వాధీనం చేసుకోవడం వైకాపా ప్రభుత్వ అభద్రతాభావానికి నిదర్శనం అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ పరంగా నిర్వహించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభలకు ముఖ్యమంత్రి వెళ్లే మార్గంలో భారీకేడ్లను, పరదాలను, ఏర్పాటు చేస్తూ, ఆయా ప్రాంతాల్లో దుకాణాలను బలవంతంగా మూయిస్తూ, పొదుపు మహిళలను వారి కుటుంబ సభ్యులను వారికి అంగీకారం కాకపోయినా ఆయా గ్రూపుల లీడర్ల ద్వారా ఒత్తిడికి గురిచేసి సభలకు తరలిస్తున్న వైకాపా ప్రభుత్వం సభలకు వచ్చే మహిళలను అగౌరవపరచడం వారు ధరించిన దుస్తులలో భాగమైన చున్నీలను బురఖా లను తొలగించాలని షరతు విధించడం దుర్మార్గం అన్నారు.ఒక్క ఛాన్స్ నినాదంతో అఖండ విజయం సాధించి నలభై నెలలుగా ప్రజా వ్యతిరేక, అరాచక, నియంతృత్వ, అణచివేత, అభివృద్ధి రహిత, అధిక అప్పులతో పాలనను సాగిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో మహిళల చున్నీలను బురకాలను తొలగించి మహిళలను అవమానించినందుకు ప్రజలు రాబోవు ఎన్నికల్లో వైకాపా కి తగిన బుద్ధి చెప్పడం ద్వారా ఓడించడం ఖాయమని తూపిలి గీతావాణి హెచ్చరించారు.

### తుఫానుపై వాలంటీర్లకు అవగాహన సదస్సు



వాకాడు మేజర్ న్యూస్: నవంబర్ 23 తుఫానుపై తీరప్రాంత సచివలయాల. దుగరాజపట్నం జేకే పాలెంలో బుధవారం తుఫాన్ పై వలేంటీర్ లకు వాకాడు ఎంపీడీవో గోపీనాథ్ సూచనలు ఇచ్చారు, లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకొనవాల్సినది గా తెలియచేసి, వీరప్రాంత పరిస్థితులు ఎప్పటికప్పుడు మండల కేంద్రానికి తెలియజేసే విధంగా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

# వల్లూరు శివాలయంలో మంత్రి కాకాణి పూజలు.





ముత్తుకూరు నవంబర్ 23( మేజర్ న్యూస్) రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం వల్లూరు శివాలయం నందు పూజ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి ఆకాంక్షించారు. శివాలయంలో కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో విశిష్టమైనదని, శివునికి ఎంతో ప్రీతికరమైనదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని ఆ మహా దేవుడిని ప్రార్థించినట్లు చెప్పారు. అనంతరం కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న మంత్రి భక్తులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పల్లికొండ పెంచల ప్రతాప్ ముదిరాజ్, తాసిల్దార్ మనోహర్ బాబు, ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్తలతో నిమ్మలో మంచి దిగుబడులు



గూడూరు రూరల్, మేజర్న్యూస్ నిమ్మ తోటలలో ముందు జాగ్రత్తలతో మంచి దిగుబడులు పొందవచ్చునని తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. గూడూరు మండలం పాలిచెర్ల గ్రామంలో ఉద్యాన పంటల సాగుపై ఆత్మ పథకం క్రింద ఏర్పాటు చేసిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిమ్మ తోటలకు విరివిగా సేంద్రియ ఎరువులు, వేపపిండి, జీవ శిలీంద్ర నాశిని మందులు, జీవన ఎరువులు వాడకం వలన మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయని వివరించారు. చెట్లకు చీడపీడలను తొలి దశలోనే నివారణ చర్యలు చేపడితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం ఏ.ఓ వేణుగోపాల రావు రబీ కాలంలో సాగు వరి యాజమాన్యం గురించి వివరించారు. వరిలో చిరుపొట్ట దశలో పొటాష్ వాడకం వలన గింజ నాణ్యత పెరుగుతుందని తెలిపారు. ఎఓ రమేష్ మాట్లాడుతూ,పంట నమోదు చేసిన రైతులకు ఫిజికల్ అక్నాలెడ్జ్మెంట్ పత్రాలను అందించి. పంటలోన్ కొరకు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంటరుణాల కొరకు, పంటల బీమా,పంట నష్ట పరిహారం కొరకు పంట నమోదు చేసుకుని రైతులు తప్పని సరిగా ఈ ఫిజికల్ అక్నాలేడ్జెంట్ పత్రాలను రైతు భరోసా కేంద్రం నుంచి పొందాలని తెలిపారు. శిక్షణ తరువాత ఆత్మ నెల్లూరు డిపిడి శివన్నారాయణ, గూడూరు ఏడిఏ గోపి నాయక్, మండల వ్యవసాయ్ధికారి రమేష్, వీఏఏ శివ, మమత బృందం కలిసి నిమ్మ తోటలు పరిశీలించి రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలిచెర్ల గ్రామ సర్పంచ్ కె విజయభాస్కర్ రెడ్డి, ఆర్ బి కె వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈ వసంత్ కుమార్ రెడ్డి యలపల్లి శ్రీనివాసులు, భాస్కర్ రాజు, శ్రీనివాసులు రాజు,బాబు, శ్రీనివాసులు,సురేష్,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపా రెడ్డి కి జన్మదిన వేడుకలు



వాకాడు మేజర్ న్యూస్: నవంబర్ 23పెద్దలు, ప్రజల శ్రేయోభిలాషి, ఆత్మీయులు, మహోన్నత వ్యక్తిత్వం కలిగిన గొప్ప సేవా మూర్తి, నిరంతరం ప్రజా సంక్షేమంకోసం పరితపించే గొప్ప సేవకులు, ఆపదకాలం లో ఆపద్బాంధవుడిగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ..వారిని అన్ని విధాలా ఆదుకుంటూ ప్రజల ఆదరాభిమానాలు అందుకుంటూ ఏవర్ గ్రీన్ హీరోగా అందరివాడుగా కీర్తి ప్రతిష్టలు గడియించి, విశ్వసనీయతకు నిలువెత్తునిదర్శనం గా ఉంటూ... డేరింగ్ అండ్ డైనమిక్ పొలిటికల్ లెజెండ్ గా , పేరు పొందిన వాకాడు మండల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించి ప్రజల్లో సుస్థిర స్థానం పొందిన పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి వందలాదిమంది సమక్షంలో ఘనంగా పుట్టినరోజులు వేడుకలు జరుపుకున్నారు, ఆయన పుట్టిన రోజున కోట వాకాడు చిట్టమూరు గూడూరు మండలాల నుంచి అభిమానులు అభిమానులు వచ్చి వారి సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం అభిమానుల్లో ఒక్క పండగ దినంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు, వైయస్సార్సీపీ నాయకుడు అయినప్పటికీ పార్టీలకు అతీతంగా అనేక మంది నాయకులు వచ్చి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం - దేవరవేమూరు

### వేలము ప్రకటన

ఇందుమూలముగా దేవరవేమూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రజలకు తెలియజేయునదేమనగా తే 29-11-22 దిన మధ్యాహ్నం 12.00 గంటలకు సర్పంచ్ గారి అధ్యక్షతన మరియు మండల విస్తీరణాధికారి సమక్షంలో దేవరవేమూరు గ్రామ చెరువును 1432 వ ఫసలీకి బహిరంగ వేలం నిర్వహించబడును. వేలంపాట పాడదలచినవారు రూ. 12,500 డిపాజిట్ చెల్లించి పంచాయతీ షరతులకు లోబడి వేలంలో పాల్గొనవలెను.పాట పూర్తయిన వెంటనే అందులో సగం పైకం చెల్లించవలెను. మిగతా పైకం 7 రోజులలోపల చెల్లించవలెను. మిగతా వివరములకు పంచాయతీ కార్యదర్శి దేవరవేమూరు వారిని పంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

సం/- యం.డి.జిలాని బేగ్,
పంచాయతీ కార్యదర్శి, దేవరవేమూరు గ్రామం.
సెల్: 9440087503

## శ్రీకాళహస్తి నడికుడి రైలు మార్గాన్ని త్వరగా పూర్తి చేయాలి

### లోక్ సత్తా మాలకొండ రెడ్డి



వింజమూరు మేజర్ న్యూస్‌దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్నా శ్రీ కాళహస్తి నడికుడి రైల్వే మార్గాన్ని త్వరితగతిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు కలిసి పూర్తిచేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ ఈ పంచాయతీ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి కోరారు. బుధవారం వింజమూరులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో నరసరావుపేట,ఒంగోలు నెల్లూరు తిరుపతి పార్లమెంట్ సభ్యులు గట్టిగా కృషి చేయాలని నిధులు మంజూరు చేయించాలని అన్నారు రైలు మార్గం లేని వెనుకబడి ఉన్న ప్రాంతాలకు ఎంతగానో ఉపయోగపడే ఈ రైలు మార్గం నిర్లక్ష్యం చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా కృషి చేయాలనిలోక్ సత్తా మాలకొండ రెడ్డి కోరారు.

## అన్నదాన కార్యక్రమం



వింజమూరు మేజర్ న్యూస్‌వింజమూరు లోని ప్రసన్న నగర్ లో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు కార్తీక మాస సందర్భంగా ఉదయ దాతలు అయినటువంటి వెలుగోటి కృష్ణయ్య గారి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని రాజేశ్వరి కుమార్తెలు సుజాత విజయలక్ష్మి సరస్వతి అల్లుళ్లు కోటేశ్వరరావు వెంకటరాజా కిరణ్ కుమార్ మనవళ్లు మనవరాలు గౌరీ శివప్రియ, రేణ శ్రీ,సోనీ, మణి కృష్ణ, శివ శ్రీ కీర్తన, కార్తీక్ గార్లు అన్నదాతలుగా వ్యవహరించారు. కార్తీక అమావాస్య కార్యక్రమాన్ని ( కార్తీక మాస చివరి రోజు ) సందర్భంగా దేవస్థానం నందు నెలకొల్పబడిన పార్థీవ శివలింగానికి అభిషేకాది అర్చనలు జరిపిన అనంతరం సాయిబాబా గుడి పూజారి నవీన్ స్వామిచే వినాయక స్వామి పూజ సుబ్రహ్మణ్య స్వామి అష్టోత్తరం శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. తదుపరి అయ్యప్ప స్వామి పూజను అయ్యప్ప స్వామి శరణు ఘోష శాస్త్ర స్తుతి కర్పూర నీరాజనా హారతి క్షమాపణలతో కూడిన పూజను దేవస్థానం గురు స్వాములైన ఎ సి డి సి ప్రసాద్ స్వామి వసంతరావు స్వామి దేవర స్వామి డివి స్వామి మస్తాన్ రెడ్డి స్వామి మనం హరీష్ స్వామి వెలుగోటి కృష్ణలచే శాస్త్ర యుక్తంగా క్రమ పద్ధతిలో జరిపెను. తదుపరి ఉభయ దాతలు అన్నదానా కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు గోవింద స్వాములకు సాధారణ ప్రజలకు సంతృప్తికరమైన బిక్షం అందించి అందరి చేత అన్నదాత సుఖీభవ అని అందరి ఆశీస్సులు మన్ననలు పొందెను. పై కార్యక్రమానికి సేవకులుగా రమేష్ స్వామి వినయ్ స్వామి దేవస్థానం కన్య స్వాములు తమ సేవలను అందించేరి. మాల్యాద్రి రామిరెడ్డి అయ్యప్ప రెడ్డి పర్యవేక్షించిరి.

### వాయుగుండం ప్రభావంతో

## గూడూరులో విస్తారంగా వర్షాలు

గూడూరుటౌన్, మేజర్‌న్యూస్:బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో గూడూరు ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి . మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూ ఉండడంతో పట్టణంలోని పలు వర్గాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు . దీంతో కూలీలు, ఫుట్‌పాత్ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు . బుధవారం ఉదయం గంట పాటు భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి . పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో కాలువలు పొంగి మురుగునీరు రోడ్లపై విస్తరిస్తుంది . దీంతో పాదచారులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు . మరో రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు దీంతో స్థానిక యంత్రాంగం అప్రమత్తమై ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు .

# నూతన వాహనాలతో మెరుగైన పారిశుద్ధ్య సేవలు



- మేయర్ పి. స్రవంతి

కార్పొరేషన్, మేజర్ న్యూస్‌జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలకు అనుగుణంగా భవన నిర్మాణ మిగులు సామాగ్రి, శిథిలాలను తరలించేందుకు నూతన వాహనాలను కేటాయించి, నగర వ్యాప్తంగా మరింత మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించనున్నామని నగర పాలక సంస్థ మేయర్ పి.స్రవంతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ హితానికై నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థకు మంజూరైన ప్రోత్సాహకం మొత్తం రూ.76 లక్షలతో కొనుగోలు చేసిన 8 ట్రాక్టర్లను కార్యాలయం ప్రాంగణంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భవనాల నిర్మాణంలో మిగులు నిర్మాణ సామాగ్రి, పాత నిర్మాణాల కూల్చివేత అనంతరం మిగిలే శిథిలాలను నూతన వాహనాల సాయంతో త్వరితగతిన తొలగించగలమని తెలిపారు. నగర పాలక సంస్థ సూచించిన పారిశుద్ధ్య నిర్వహణ ప్రమాణాలను ప్రజలంతా ఆచరించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మేయర్ ఆకాంక్షించారు.అనంతరం కమిషనర్ శ్రీమతి హరిత మాట్లాడుతూ నూతన ట్రాక్టర్ల వినియోగంతో కన్స్ట్రక్షన్ %డ% డెమోలిష్ వేస్ట్ మెటీరియల్ తరలింపుతో పాటుగా డ్రైను కాలువల సిల్టు పూడికతీతను కూడా సులభంగా తరలించవచ్చని తెలిపారు. ప్రజలంతా తడి, పొడి చెత్తలను విడివిడిగా అందించి రీసైక్లింగ్ ప్రక్రియకు సహకరించాలని కమిషనర్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మొబీనా, కార్పొరేటర్లు మొయిళ్ళ గౌరి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల మహేష్, సత్తార్ బాషా, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్ కుమార్, సంజయ్, చంద్రయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు రోటరీ క్లబ్బుకు అవార్డు



గూడూరుటౌన్, మేజర్‌న్యూస్:ప్రజా ప్రయోజన కరంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించి ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ప్రతిష్టాత్మకంగా అవార్డులను అందజేస్తుందని ఈ క్రమంలో గూడూరు రోటరీ క్లబ్ శాఖ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 మాజీ గవర్నర్ మునిగిరీష్ అన్నారు . బుధవారం గూడూరు పట్టణంలోని రోటరీ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు . రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 పరిధి లో ఉన్నటువంటి రోటరీ క్లబ్ ల యొక్క పనితీరును పరిశీలించి ప్రతి సంవత్సరం రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 అవార్డులను అందజేస్తోంది . 2021-22 సంవత్సరానికి సంబంధించి గూడూరు రోటరీ క్లబ్ శాఖ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది . ఈ క్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 మాజీ గవర్నర్ మునిగిరీష్ మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్3160 పరిధిలో 80 క్లబ్బులు ఉన్నాయని తెలిపారు . వీటిలో ప్రతి సంవత్సరం 4 లేదా 5 క్లబ్ లను వాటి పనితీరు ఆధారంగా అవార్డులకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు . గూడూరు రోటరీ క్లబ్ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆధారంగా అవార్డుకు ఎంపిక అయిందని అందుకు సహకరించిన రోటరీ క్లబ్ సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు రోటరీ క్లబ్ సభ్యులు ఉన్నారు .

## అఖిల్‌కు ఆర్థిక సహాయం



గూడూరుటౌన్, మేజర్‌న్యూస్:అనారోగ్యంతో బాధపడుతున్న అఖిల్ అనే వ్యక్తికి ఆర్థిక సహాయం అందించేందుకు గూడూరు జ్యూవలరీ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు . గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో జ్యువలరీ అండ్ పాన్ బ్రోకర్ అసోసియేషన్ దాతృత్వంతో రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో ఉన్న అఖిల్ అనే యువకుడికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డియస్‌పి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అఖిల్ కు అందజేశారు డియస్‌పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి సర్జరీ కి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న అఖిల్ కు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యూవలరీ అండ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని తోటి వారి కష్టం వచ్చినప్పుడు ఒకరికొకరు సహాయం అందించు కోవడం శుభపరిణామమని తెలిపారు సేవా కార్యక్రమాలకు మా వంతు సహకారం అందిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ,అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సోమిశెట్టి చెంచురామయ్య ,సొల్లేటి సురేష్ ,తాళంకి సురేష్ పాల్గొన్నారు .

### బాలుడు చికిత్స కోసం

## మానవత్వం చాటుకున్న సచివాలయ ఉద్యోగులు



అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ అనుమసముద్రం పేట మండలం పెద్దబ్బిపురం గ్రామ పంచాయతీ పరిధిలో పల్ల.చేతన్ (4 సం)అనే బాలుడి బ్లడ్ క్యాన్సర్ తో చెన్నై లోని హాస్పిటల్ లో చికిత్సతీసుకుంటున్నారు అయితే చికిత్స నిమిత్తం 15 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని హాస్పిటల్ సిబ్బంది తెలియజేశారని బాలుడు తల్లిదండ్రులు తెలిపారు ఈ మేరకు బాలుడు చికిత్స కోసం సచివాలయ ఉద్యోగులు వాలంటీర్స్ అందరూ కలిసి తమ వంతుగా 58000/- రూపాయలు కలెక్ట్ చేసినట్లు సచివాలయ ఉద్యోగుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖాదర్ వలీ తెలిపారు ఈ మేరకు జిల్లాకలెక్టర్ డి.పి.ఓ చేతుల మీదుగా నగదును పల్ల .చేతన్ తండ్రి పల్ల.కేశవులు కు అందజేయడం జరిగింది. బాలుడి చికిత్సకోసం సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ/వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీ షేక్ ఖాదర్ వలి తెలియజేశారు బాలుడి చికిత్సకోసం తమ వంతుగా సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు రామనారాయణ,మనోహర్, అహ్మద్ పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రిన్సిపాల్



కావలి, సూర్య: కావలి రూరల్ మండలం రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కుమార్ కాలేజ్ అభివృద్ధి కోసం తన స్నేహితుల ద్వారా సహాయ సహకారాలు తీసుకొంటూ వారి ద్వారా కంప్యూటర్లు, టెన్నిస్ కోర్టు సమకూర్చుకొని, కళాశాల నేమ్ బోర్డును కూడా స్నేహితుల సహాయర్ధంగా నిర్మించారని బుధవారం సామాజిక కార్యకర్త ఎం మాలకొండారెడ్డి ఆయనను అభినందించారు. కళాశాల కోసం నిరంతరం కృషిచేస్తున్న డాక్టర్ సునీల్ కుమార్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ తన స్నేహితులు అడగగానే కళాశాలకు విద్యార్థులకు అవసరమైనవి అందించడం జరిగిందని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా కాలేజ్ కొరకు నావంతుగా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు



కావలి, సూర్య : కావలి పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌డిఓ ఆఫీస్ పరిపాలన అధికారి సూర్యనారాయణ సింగ్‌కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి కృష్ణమోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాల ఇబ్బందుల వలన, అనారోగ్య కారణాలు వచ్చినపుడు గతంలో వారి కుటుంబ సభ్యుల ద్వారా పనిచేయించుకొనుటకు కొంత వెసులుబాటు ఉండేదని తెలిపారు. ఇప్పుడు అయితే కార్మికులకు అటువంటి వెసులుబాటు లేకుండా వారి స్థానంలో వారికుటుంబ సభ్యులను పనిచేయనీయకుండా ఇబ్బందులు పెడుతున్నారని అంతేకాకుండా కార్మికులకు గతంలో మస్టర్ 5.30గంటల వరకు కొనసాగేదని ఇప్పుడు అయితే 5.15గంటలకల్లా మస్టర్ మూసివేస్తున్నారని దీని వలన కొంతమంది కార్మికులకు తిరిగి ఇంటికి వెళ్ళి పోవాల్సి వస్తుందని వారు తెలిపారు. ముఖ్యంగా కార్మికులకు పనిముట్లు, యూనిఫామ్, గ్లౌసులు, కొబ్బరినూనె, సబ్బులు ఇవ్వాల్సి ఉన్నప్పటికి మున్సిపల్ అధికారులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈ విషయాలు అన్నింటిమీద కావలి ఆర్‌డిఓ దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు. ఆర్‌డిఓ వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలోసిఐటియునాయకులు పెంచల నరసింహ, యూనియన్ నాయకులు శీనయ్య, మహేష్, ఒంగోలు రమేష్, శివకోటయ్య, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆత్మాభిమానానికి భంగపాటు కల్పించిన వైకాపా సభ



### సభలో ఆడపడుచులకు ఘోర అవమానం :గుంటుపల్లి శ్రీదేవి చౌదరి

కావలి, సూర్య :వైఎస్ఆర్‌సిపి నరస్సాపురంలో నిర్వహించిన బహిరంగసభలో మహిళలకు ఘోరఅవమానం జరిగిందని తెలుగుదేశం పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తన ఆవేదనను వ్యక్త పరిచారు. ఆమె మాట్లాడుతూ నరస్సాపురంలో జరుగుతున్న వైసిపి సభకు మహిళలను వైసిపి పార్టీ వారు తీసుకొచ్చే తరుణంలో నల్లచున్నీలను, ముస్లిం మహిళలు ధరించి ఉన్నారు. అయితే బురఖాలను తొలగిస్తేనే సభ ప్రాంగణంలోకి అనుమతిఇస్తామని పోలీసులు చెప్పడం మహిళలను అవమానించడమేనని అన్నారు. ఇది తెలుగు ఆడపడుచులకు జరిగిన ఘోర అవమానమని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి 40నెలల కాలంలో మహిళలపై ఎన్నో దుర్మార్గాలు, అత్యాచారాలు జరిగినప్పటికి ప్రభుత్వపెద్దలు తగిన విధంగా స్పందించలేదని తెలిపారు. మహిళల ఆత్మభిమానానికి, ఆత్మగౌరవానికి చిహ్నంగా ధరించే వస్త్రములో భాగమైన నల్లచున్నీలను ముస్లిం మహిళలు ధరించే నల్లబురఖాలను తొలగించాలనే షరతు విధించడం తీవ్ర అభ్యంతరకరం అన్నారు. తాము ప్రసంగిస్తున్న సమయంలో సభలో నిరసన తెలియచేస్తారనే భయంతో నల్లచున్నీలను ధరించి మహిళల చున్నీలను, మహిళల బురఖాలను వర్షం వస్తుందేమోనని ముందుగామహిళలు తెచ్చుకొన్న నల్లగొడుగులను సైతం స్వాధీనం చేసుకోవడం వైసిపి ప్రభుత్వ అభద్రత భావానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభలకు ముఖ్యమంత్రి వెళ్ళే మార్గంలో బారికేడ్‌లను, పరదాలను ఏర్పాటు చేస్తూ ఆయా ప్రాంతాలలో దుకాణాలను బలవంతంగా మూయిస్తూ, పొదుపు మహిళలను, వారి కుటుంబ సభ్యులను వారికి ఇష్టం లేకపోయినప్పటికి సభలకు గ్రూపులీడర్లు తరలిస్తుండటం ఎంతవరకు సమంజసమో ప్రజలు అర్ధం చేసుకోవాలని ఆమె తెలిపారు. వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని, మహిళల చున్నీలను, బురఖాలను తొలగించి మహిళలను అవమానించినందుకు రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పించడం జరుగుతుందన్నారు.

# సత్యసాయిబాబా 97వ జన్మదినోత్సవం





కావలి, సూర్య : కావలి పట్టణంలో సర్వబొట్లవారివీధిలో శ్రీసత్యసాయి సేవాసమితి వారి ఆధ్వర్యంలో బుధవారం భగవాన్ శ్రీసత్యసాయిబాబా 97వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకాలు, పలు రకాల పూలతో అలంకరణ, ఉయ్యాల ఉత్సవం, విష్ణు, లలితసహస్రనామపారాయణాలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు 97మందికి దుప్పట్లు పంపిణీ చేసారు. ఏరియా వైద్యశాలలో 250మందికి అన్నదానం మరియు సాయిబాబా మందిరంలో 300మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈకార్యక్రమం మొత్తం సాయిబాబా మందిర కమిటీ ప్రధాన కార్యదర్శి కర్నాటి సుబ్బారావు, కొత్తూరు సత్యనారాయణ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# పాత నేరస్థులను అరెస్టు చేసిన పోలీసులు



కావలి, సూర్య : జిల్లా ఎస్‌పి విజయరావు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో నాఖాబంద్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసారు. ఎస్‌పి ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి కావలి నియోజకవర్గం అల్లూరు మండలం సింగపేట గ్రామసెంటర్‌లో అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి తన సిబ్బందితో నాఖా బంద్ నిర్వహిస్తూ వాహనాలు తనిఖీ చేస్తున్నారు. మంగళవారం రాత్రి 11గంటల సమయంలో ఏపి26, ఏఎం 9512 నెంబర్ గల టాటా విస్టా కారు, జాతీయ రహదారివైపు నుంచి అల్లూరు వైపునకు వస్తూ సింగపేట సెంటర్‌లో వున్న సిబ్బంది నాఖా బంద్ నిర్వహించడం చూసి కారు తిప్పుకొనిపారిపోవడానికి ప్రయత్నించారు. ఇంతలో గమనించిన ఎస్ఐ కారు చుట్టిముట్టి పట్టుకొనగా అక్కడ మొత్తం ఐదుమంది ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు. అందులో కొంతమంది అల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రాబరీ కేసులో పాత ముద్దాయిలుగా ఉన్నారు. గమనించిన సిబ్బందిని వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద ల్యాప్ ట్యాప్‌లు కత్తులు, రాడ్లు, చేతి గ్లౌజులు, మద్యం బాటిళ్ళు ఉండటం గమనించారు. వారిని విచారించగా అల్లూరు గ్రామంలో ఆర్‌డిఆర్ కాలనీలో ల్యాప్‌ట్యాప్‌లు దొంగిలించినట్లు, బుచ్చిరెడ్డిపాలెంలో ఒక ఇంటిలో దొంగతనం చేయడానికి, నెల్లూరు నవాబ్ పేటలో కిడ్నాప్ 5లక్షలు ఒప్పందంకుదుర్చుకొన్నట్లు, సంగం గ్రామపరిధిలో ఒకరిని చంపుటకు సుఫారి తీసుకొన్నట్లు, నెల్లూరులో 30లక్షల విలువ చేసే ఇంటి పత్రాలను దొంగిలించి వేరే వ్యక్తికి అప్పగించే నిమిత్తం సుఫారి మాట్లాడుకొన్నట్లు అంతేకాకుండా కోవూరులో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొన్న వ్యక్తిని చంపుటకు పథకాలు వేసుకొని నేరాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. అంతేకాకుండా 13.8.2022 తేదీన కలువాయిగ్రామంలో ఒక మామిడితోట ఇంటిలో ఉన్న ఒక వ్యక్తికి కళ్ళకు నోటికి టవల్ కట్టి, కాళ్ళు చేతులు కొట్టి అతని మెడలో ఉన్న చైన్‌లు రెండు, ఉంగరాలు 3, బ్రాస్ లెట్ 1, బీరువాలో ఉన్న నగదును దోచుకొనిపోయారు. ఆ కేసులో మహేష్‌ను పట్టుకోగా మిగిలిన వారు పరారీలో ఉన్నారని అడిషనల్ ఎస్‌పి తెలిపారు. అంతేకాకుండా ముద్దాయిలను ముందుగా పోలీసులు పట్టుకోవడం వలన రెండు హత్యకేసులు, ఒక కిడ్నాప్, ఘోరాలు జరగకుండా నివారించగలిగారని వారిని అభినందించారు. అడిషనల్ ఎస్‌పితో పాటు కావలి డిఎస్‌పి వెంకటరమణ, రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెస్ట్ ఉన్నతపాఠశాలలో కోలాహలంగా విద్యా,వైజ్ఞానిక ప్రదర్శన





ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు పట్టణంలోని జిల్లాపరిషత్ వెస్ట్ ఉన్నతపాఠశాలలో బుధవారం కోలాహలంగా విద్యా,వైజ్ఞానిక ప్రదర్శనలు(సైన్స్‌ఫేర్) నిర్వహించారు. విద్యార్థులు తమ విజ్ఞానంతో పోటాపోటీగా వివిద నూతన నమూనాలు రూపొందించి ప్రదర్శించారు. సైన్స్,గణితం,సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు ఈప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఈపాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు సరికొత్త ప్రయోగాత్మక నమూనాలను ఆవిష్కరించి ప్రదర్శించారు. అందరు ఉపాధ్యాయులు,తదితరులు వాటిని పరిశీలించారు. విద్యార్థులు తమ మేధస్సుతో రూపొందించిన నమూనాలను పరిశీలించిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈపాఠశాల నుండి ఐదు ప్రాజెక్టులను మండలస్థాయి ప్రదర్శనకు ఎంపికచేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గన్నారు.

## ఉపాధిహామీపనుల గుర్తింపుకు గ్రామసభలు నిర్వహించాలి



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఉపాధిహామీపథకం ద్వారా చేపట్టాల్సిన పనుల గుర్తింపుకోసం గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని ఆత్మకూరు ఎంపిడివో సి.శ్రీనివాసులు కోరారు. బుధవారం ఆయన తమ కార్యాలయంలో ఉపాధిహామీపథకం సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగించారు. ఎన్ఆర్‌యిజిఎస్ 2023-24 ఆర్థికసంవత్సరానికిగాను పనుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి గ్రామసభల్లో ఆమోదింపజేసుకోవాలని శ్రీనివాసులు సూచించారు. ఇందుకోసం ఆయా పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులతో ఉపాధిహామీ క్షేత్రసహాయకులు, మేట్‌లు సమన్వం చేసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున వేతనాలకోసం పంటకాలువల పనులు త్వరితగతిన చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టేలా ప్రణాళిక రూపొందించి ఆమోదం పొందిన అనంతరం పాలనాపరమైన మంజూరులు పొంది పనులు చేపట్టాలని, తద్వారా కూలీలకు ఉపాధి, గ్రామాల్లో అభివృద్ధి, సమస్యలపరిష్కారం ఉంటుందని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈసమావేశంలో ఉపాధిహామీ పథకం ఏపివో ఎం.శిరీషా, టెక్నికల్‌అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గన్నారు.

# ఆటలు,క్రీడలు బహుళప్రయోజనకరం -కమీషనర్










ఆత్మకూరు,మేజర్‌న్యూస్: విద్యార్థులకు, యువతకు ఆటలు,క్రీడలు బహుళప్రయోజనకరమని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ ఎం.రమేష్‌బాబు పేర్కొన్నారు. ఆత్మకూరులోని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజిలో బుధవారం విక్రమసింహపురి విశ్వవిద్యాలయ అంతర్‌కళాశాలల క్రీడాపోటీలను కాలేజి ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా కమీషనర్ రమేష్‌బాబు అతిధిగా పాల్గని ప్రారంభించారు. క్రీడాకారుల కోలాహలం మధ్య ఈ పోటీలు అట్టహాసంగా ప్రారంభయయ్యా, ఈసందర్భంగా కమీషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు అభ్యాసంతోపాటు ఆటలు,క్రీడల్లో తర్ఫీదుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, యువత ఆటలు,క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ఆటలు, క్రీడల వలన దేహదారుఢ్యం, ఆరోగ్యం, మానసికప్రశాంతత, మానసికోల్లాసం,మానసికవికాసం, క్రమశిక్షణ అలవడుతాయని, ఉన్నతవిద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యత లభిస్తాయని కూడా ఆయన పేర్కొన్నారు. కాలేజి కరస్పాండెంట్ ఎస్.రాధాకృష్ణయ్య మాట్లాడుతూ తమవంతుగా తమ కాలేజిలో ఆటలు,క్రీడలను ప్రోత్సహిస్తుంటామని,అందుకోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సమయం కేటాయిస్తుంటామని పేర్కొన్నారు. ఈపోటీల్లో పాల్గంటున్న క్రీడాకారులు తమ క్రీడాప్రతిభ చూపాలని, విజేతలుగా నిలవాలని ఆయన కోరారు. విక్రమసింహపురి స్పోర్ట్స్‌బోర్డ్ సెక్రటరి డాక్టర్ కనుమూరు సునీత అతిధిగా పాల్గని ప్రసంగిస్తూ విద్యార్థులు తమ అభ్యాసంపట్ల శ్రద్ధచూపతుండడంతోపాటు ఆటలు,క్రీడలకపట్ల కూడా శ్రద్ధ చూపాలని, తద్వారా ప్రయోజనాలు పొందాలని కోరారు. తమవంతుగా కాలేజిలో విద్యతోపాటు క్రీడలు,ఆటలను ప్రోత్సహిస్తున్నామని ప్రిన్సిపాల్ జి.వరకుమారి పేర్కొన్నారు. ఆటలు,క్రీడలపట్ల శ్రద్ధతో తర్ఫీదునిస్తూ వారిని ప్రోత్సహిస్తూ వివిద స్థాయి పోటీలకు కూడా తమ విద్యార్థులను పంపుతుంటామని పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తమ కాలేజిలో గతంలో కూడా విశ్వవిద్యాలయ స్థాయి పోటీలను నిర్వహించామని, మళ్ళీ ఈదపాకూడా అవకాశం లభించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. యూనివర్శిటి పరిశీలకులు ఎం.రవీంద్రబాబు, కావలిజవహర్‌భారతి కాలేజి పి.డి ప్రసాద్‌రెడ్డి, నారాయణరాజు, కృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు. తొలిరోజు కబడ్డిపోటీల్లో కావలి జవహర్‌భారతికాలేజి, శ్రీసాయికాలేజిలు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి, కావలి ఎంఎస్ఆర్ డిగ్రీకాలేజి, నెల్లూరు చంద్రారెడ్డి కాలేజి, కోవూరు ప్రభుత్వ డిగ్రీకాలేజి టీమ్‌లు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈకార్యక్రమంలో కాలేజి పూర్వప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులురెడ్డి, పలువురు అధ్యాపకులు,జిల్లా నలుమూలలనుండి విచ్చేసిన క్రీడాకారులు, ఈకాలేజి విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

# అంగన్‌వాడీభవనాల నిర్మాణాలు పూర్తయ్యేదెన్నటికో

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరులో నిధులకొరత అని, ఇతరత్రా కారణాలని అనేక భవనాలు నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, పూర్తియిన భవనాలు వివిద కారణాలతో వినియోగంలో లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తుండడం అనాదిగా ఆనవాయితీగా ఉంది. మండలంలోని నువ్వురుపాడు అరుందతీయకాలనీలో గత మూడేళ్లుగా ముళ్ళచెట్ల మధ్య ఒక అర్ధాంతరనిర్మాణ భవనం కన్పిస్తుంటుంది. అది అంగన్‌వాడీ భవనమని, శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని కాలనీవాసులు తెలిపారు. నువ్వురుపాడు, మహిమలూరు, అప్పారావుపాళెం, నాగులపాడు,చెర్లోయడవల్లి, సాతానుపల్లి, శ్రీనివాసపురం, పమిడిపాడుల్లో కూడా అదేమాదిరిగా భవనాల నిర్మాణాలు నిలిచిపోయి ఉన్నాయని ఆయా గ్రామాల వారు చెబుతుండేవారు. అప్పట్లో ఒక్కో భవనానికి 7లక్షల రూపాయలవంతున మంజూరు కాగా శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని చెబుతుండేవారు. ఆత్మకూరులో పలు భవనాల పరిస్థితి చూస్తే అత్యంత విడ్డూరంగా, విచిత్రంగా ఉంటుంది. 9సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బి అతిధిగృహం భవనం, ఐదేళ్ళుగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాలభవనాల నిర్మాణాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. సాతానుపల్లి వద్ద నిర్మించిన పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. మహిమలూరులో డ్వాక్రా భవనం 12సంవత్సరాలుగా శ్లాబ్‌లెవల్‌లో దర్శినమిస్తోంది. ఈవిషయమై అధికారులతో మేజర్‌న్యూస్ మాట్లాడగా ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 20 భవనాలు ఇలాగే ఉన్నాయని, నిధులు కొరతతో పనులు నిలిపివేవామని తెలుపగా తమవంతుగా ఏయి ద్వారా ఏఏ భవనానికి ఎంత నిధులు అవసరమో అంచనాలు వేయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. మరి జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.



## గుంటలమయంతో ఉన్న గ్రామీణ రోడ్డు,




తిరుపతి జిల్లా పెళ్లకూరు సూర్య మేజర్ న్యూస్ మండలంలో కురుస్తున్న వర్షాలకు నాయుడుపేట పూతలపట్టు ఎన్హెచ్ 71 జాతీయ రహదారి నుండి శిరసానంబేడు, రాజుపాలెం, బంగారం పేట, రోసనూరు, సీఎన్ పేట, చెంబేడు, మొదలగు ప్రాంతాలకు పోవు గ్రామీణ రోడ్డు భారీ వాహనాలు ప్రవేశించడంతో గుంటలు పడి రోడ్డు చిత్త చిత్తగా మారడంతో ఆ రోడ్డులో ప్రవేశించడానికి గ్రామీణ ప్రాంత వాస్తవులు భయాందోళనకు గురవుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు,అ గ్రామీణ ప్రాంతా రోడ్డులో ద్విచక్ర వాహనాలు ఆటోలు స్కూల్ పిల్లల బస్సులు మొదలగు వాహనదారులు రాకపోకల కొరకు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు ఈ దుస్థితిపై ప్రత్యేక చర్యలు చేపట్టి గుంటలు మయముతో ఉన్న రోడ్డును బాగా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కలర్ షైన్ పరిశ్రమలో కార్మికుడు మృతి




గూడూరు రూరల్ , మేజర్ న్యూస్ గూడూరు మండలం మంగలపూరు రెవిన్యూ పరిధిలోని కలర్ షైన్ ఫ్యాక్టరీ లో ప్రమాదవశాత్తు సలీం( 30) అనే యువకుడు మృతి చెందారు. బుధవారం ఉదయం జరిగినప్రమాద సమాచారాన్ని బయటకు రానీయకుండా పరిశ్రమ వర్గాలు గోప్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తోంది. ఫ్యాక్టరీ యాజమాన్యం వ్యవహరి ంచిన తీరుపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు సమాచా రంతో ఘటన వెలుగులోకిరావడం విశేషం. మృతదేహానికిగుట్టుచప్పుడు కాకుండా పోస్టుమార్టం నిర్వహించి స్వస్థలం ఉత్తరప్రదేశ్ కు మృతదేహం తరలింపు. పోలీసులుకేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. పోలీసులు వ్యవహరించిన తీరుపై విమర్శలు వచ్చిపడుతున్నాయి.

# చేజర్ల పోలీస్ స్టేషన్లో నిరీక్షిస్తున్న వృద్ధాప్య మహిళ



### దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని డిమాండ్

చేజర్ల , మేజర్ న్యూస్ చేజర్ల పోలీస్ స్టేషన్లో బిల్లుపాడు గ్రామానికి చెందిన బిల్లుపాటి లక్ష్మమ్మ( 60) పై దాడి జరిగి ఐదు రోజులు కావస్తున్న ఇంతవరకు దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయలేదని పోలీస్ స్టేషన్ ఎదుట బుధవారం మూడు గంటల నుండి నిరీక్షణ చేస్తున్న వృద్ధాప్య మహిళ....వివరాలు ఇలా ఉన్నాయి చేజర్ల మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో నివాసముంటున్న బిల్లుపాటి లక్ష్మమ్మ అనే వృద్ధాప్య ,వితంతు, వికలాంగురాలు అయిన మహిళ ఆమె నివాసం ఉంటున్న ఇంటిలో గత 60 సంవత్సరాల నుండి అదే స్థలంలో నివాసం ఉంటున్నానని అయితే ఇటీవల క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో మూడు నెలలు హాస్పిటల్లో వైద్య చికిత్సల కోసం వెళ్లిన సమయంలో ఇదే అదను చూసుకుని అదే గ్రామానికి చెందిన బిల్లుపాటి రాజేశ్వరి అనే మహిళకు జగనన్న కాలనీల కింద నేను ఉంటున్న నివాస స్థలంలో పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారని గత ఎమ్మార్వోలకు, విఆర్ఓలకు నేను ఉంటున్న స్థలంలో ఆమెకు ఎలా పిసి ఇస్తారని అడగగా అప్పటినుండి గ్రామంలోని వైసీపీ నాయకులు వారిని రెచ్చగొడుతూ నాపై దాడి చేయించారని నేను ఉంటున్న ఇంటిని ధ్వంసం చేశారని నన్ను నానా బూతులు తిడుతూ నాపై దాడి చేయగా 18వ తేదీన చేజర్ల పోలీస్ స్టేషన్లో దాడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేయడం జరిగినది. అయితే ఇంతవరకు దాడి చేసిన వ్యక్తులపై ఎటువంటి కేసు నమోదు కాకపోవడంతో దాడి చేసిన వ్యక్తులు మా గ్రామంలో మమ్మలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కాలయాపన చేయకుండా కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయాలని కోరుకుంటున్న.

# తీరంలో కార్తీక్ మాసం సందడి





వాకాడు మేజర్ న్యూస్ : నవంబర్ 23 వాకాడు మండలంలోని తూపిలి పాలెం సముద్రం తీరము వద్ద బుధవారం సముద్ర మహా శివునికి రుద్రాభిషేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు కొండాపురం భీమేశ్వర స్వామి ఆలయ పండితులు కుదిపి.సుధాకర్ శర్మ తో పాటు పలువురు వేద పండితులతో మట్టితో చేయబడిన పార్థేవ శివలింగానికి రుద్రాభిషేకం వివిధ రకాల పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు నరుమూల నుంచి పెద్ద సంఖ్యతో తరలివచ్చారు గత 13 ఏళ్లుగా ఈ తతంగా పూజలు నేరవేస్తున్నట్లు సుధాకర్ శర్మ తెలిపారు పూజలు దోష నివారణ పోతాయని ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వాటం గారి వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు హ్యాపీ సేవా సంస్థఆధ్వర్యంలో.......ఇటీవల, హ్యాపీ సేవా సంస్థ ఉపాధ్యక్షులు విజయ్ దే వరకొండ అనారోగ్యం తో కిడ్నీలో రాళ్లు ఏర్పడి బాధపడుతు నెల్లూరు విజయ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకొని వారి ఇంటికి చేరుకున్న సంగతి తెలుసుకున్న హ్యాపీ సేవా సంస్థ సభ్యులందరు వెళ్లి పరామర్శించి, యోగ క్షేమములు తెలుసు కొని ఆరోగ్యం విషయం లో తగు జాగ్రత్తలు, సూచనలు, ఇచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది.....ఈ సందర్భముగా హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా , అధ్యక్షులు, ఘని బాష మాట్లాడుచు..... హ్యాపీ సేవా సంస్థ కు దేవరకొండ. విజయ్ వెన్నెముక లాంటి వారనికి అతనికి అనారోగ్యం అనితెలిసి చాలా బాధపడ్డామని, ఆపరేషన్ ద్వారా కోలుకోవడం చాలా సంతోషముగా ఉన్నదని, త్వరగా కోలుకొవాలని మరల ఆరోగ్యముతో జనజీవనప్రవంతి లోఉల్లాసంగాపాల్గొనాలని భగవంతుణ్ణి



ప్రార్థిస్తున్నా మన్నారు......ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా, సలహాదారులు చేవూరు. ప్రభయ్య, సహాయ కార్యదర్శి మారుబోయిన. నాగరాజు, సభ్యులు ఆంచింపాక. హాజరత్తయ్య, బి. క్రాంతి, షేక్. కరీముల్లా, జాగర్లపూడి. సాయిశివతదితరులు పరామర్శించారు.

# రెండుదపాలు పనులు చేసినా అక్కరకురాని ఇంటిస్థలాలు



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు మండలంలో పేదలకు గృహనిర్మాణం అంటూ గత రెండున్నరేళ్ళ క్రితం అన్ని గ్రామాల్లో స్థలాలను గుర్తించిన ప్రభుత్వం పెద్దఎత్తున ఉపాధిహామీ పథకం ద్వారా ఆస్థలాల్లో చెట్లు తొలగించడం, చదునుచేయడంకు లక్షలాది రూపాయలు వెచ్చించినా ఇంకా ఇళ్ళు మంజూరుకానందున మళ్ళీ యధావిధిగా చెట్లు పెరిగి దర్శనమిస్తుండగా మహిమలూరులో మాత్రం అదే స్థలంలో రెండవదపా చెట్లు కొట్టించినా మళ్ళీ పెరిగిపోయి కన్పిస్తున్నాయి. మండలంలోని మహిమలూరులో 202మంది పేదలకు 5ఎకరాల పొలాన్ని గుర్తించి ఎంపికచేసి 19లక్షలా47వేలా163రూపాయల వ్యయంతో చెట్లు కొట్టితొలగించడం, చదును చేయడం జరిగింది. అయితే రెండేళ్ళయినా ఇళ్ళు మంజూరుకానందున ఆపొలంలో యధావిధిగా చెట్లు పెరిగిపోయాయి. దాంతో మళ్ళీ ఉపాధిహామీ పథకం ద్వారా అక్కడి చెట్లు కొట్టించారని, ఇంకా ఇళ్ళు మంజూరుకాకపోగా మళ్ళీ పొలంలో యధావిధిగా చెట్లు పెరిగాయని కొందరు గ్రామస్థులు తెలిపారు. ఇళ్ళప్రతిపాదిత పొలాన్ని మేజర్‌న్యూస్ ఆదివారం పరిశీలించగా చెట్లు పెరిగి అడవిని తలపిస్తోంది. మరి ఇళ్ళు ఎన్నటికి మంజూరవుతాయో, మళ్ళీ 3వదపా చెట్లు కొట్టించాల్సి ఉంటుందేమో అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం ఇళ్ళు ఇంకా మంజూరుచేయనందున ఈపరిస్థితి ఏర్పడిందని, పనిచేసినచోటనే మళ్ళీ మళ్ళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో ఇంటిస్థలాలిచ్చేందుకు కోర్టుల ఆంక్షలమూలంగా జాప్యం జరిగింది. మరి ఇళ్ళ మంజూరుకు ఎందుకు జాప్యం జరుగుతుందో అర్ధంకావడం లేదంటున్నారు. ఎప్పటికి మంజూరవుతాయో, ఈపొలంను మళ్ళీ సిద్ధం చేయాల్సి ఉంటుందేమో చూడాల్సి ఉంది.

# అభయాంజనేయునికి డి ఎస్ పి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, మేజర్ న్యూస్ :ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ లో వెలసియున్న అభయాంజనేయస్వామికి డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ కోటారెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన డీఎస్పీకి ఆలయ ధర్మకర్త ఏటూరు సుధాకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆలయ సాంప్రదాయాలతో ప్రత్యేకంగా స్వాగతం పలికి స్వామివారి శేషవస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి డి ఎస్ పి కోటారెడ్డికి తీర్థప్రసాదాలు అందచేశారు.

# ప్రతిభాపోటీల్లో పాల్గనాలి -సాంస్కృతికమేళాను జయప్రదంచేయాలి



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: సిఐటియు, జనవిజ్ఞానవేదిక, ప్రజానాట్యమండలిలో నిర్వహించనున్న ప్రతిభాపోటీల్లో కళాశాల, పాఠశాల విద్యార్థులు ఆసక్తితో పాల్గనాలని, సాంస్కృతికమేళాను జయప్రదం చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం ఆత్మకూరులోని డాక్టర్ చెర్లో రమణారెడ్డిభవన్(సిపిఎంకార్యాలయం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు జి.శివప్రసాద్, షేక్ సంధాని, గద్దర్‌బాబు,షుకూర్‌లు ప్రసంగించారు. తొలుత ఈకార్యక్రమాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్11,12తేదీల్లో ఆత్మకూరులో సిఐటియు జిల్లా మహాసభలు నిర్వహించనున్న నేపధ్యంతోపాటు ఘంటసాల శతజయంతి ఉత్సవాల్లో బాగంగా విద్యార్థినీ,విద్యార్థులకు ప్రతిభాపోటీలు, సాంస్కృతికమేళా నిర్వహించతెలపెట్టామన్నారు. ప్రతిభాపాటవాల నిరూపణకు సిఐటియు,జెవివి,ప్రజానాట్యమండలిల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మండలస్థాయి పోటీల్లో పాల్గని తమ ప్రతిభను చూపాలని వారు కోరారు. పాఠశాల,కళాశాలస్థాయి వ్యాసరచనపోటీలను ఈనె25వతేదీన “భారతదేశం-లౌకికతత్వం” అనే అంశంపై నిర్వహిస్తామని, “భారతదేశం-మతసామరస్యం” అనే అంశంపై చిత్రలేఖనపోటీలు నిర్వహిస్తామన్నారు. ఈపోటీల్లో ప్రధమ,ద్వితియ,తృతియ స్థానాలు పొందే విద్యార్థులకు మండలస్థాయిలో డిసెంబర్5,6తేదీల్లో మండలస్థాయి ప్రతిభా పరిక్ష నిర్వహిస్తామని వారు తెలిపారు. వక్తృత్వపోటీలను కూడా అదే తీదీల్లో ఆత్మకూరులో నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 9,10,11తేదీల్లో ఆత్మకూరులోని నేతాజీటౌన్‌హాల్(పాతమున్సిపల్‌కార్యాలయం)లో సాంస్కృతికమేళా నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈమేళాలో పాల్గనేందుకు ఆసక్తిగలవారు డిసెంబర్4వీతేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, నరశింహులు తదితరులు పాల్గన్నారు.

# ఆత్మకూరును వణికిస్తున్న వాయుగుండం



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు పట్టణం, మండలంలో సోమ,మంగళవారం బుధవారం ఓమోస్తరుగా పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారగా ఆత్మకూరులో ఓమోస్తరు వర్షం కురవడంతోపాటు విపరీతమైన చలి జనాలను వణికిస్తోంది. రెండురోజులుగా వర్షం స్వల్పంగా కురుస్తున్నా ఆకాశం మాత్రం మేఘావృతమై చలిగాలులు విపరీతంగా ఉండగా బుధవారం ఓమోస్తరుగా వర్షం కురిసింది. పగలంతా ఆకాశం మేఘావృతమై అప్పుడప్పుడూ వర్షం కురవసాగింది. ఉదయంనుండే ఆకాశం తీవ్రంగా మేఘావృతమై పగలంతా చీకట్లుకమ్ముకొని ఓమోస్తరుగా వర్షంకురిసింది.మధ్యాహ్నం నుండి ముసురుపట్టి ఎడతెరిపి లేకుండా వర్షం కురవసాగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో ఆత్మకూరుతోసహా డివిజన్‌లోని అన్ని మండలాల్లో కూడా ఓమోస్తరు వర్షం కురుస్తోంది.అల్పపీడనం ప్రభావంతో మరో రెండురోజులుకూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్న విషయం విధితమే. ఆత్మకూరు పట్టణంలో ఈవర్షానికి చలి విపరీతంగా ఉండగా దోమలు అధికమయ్యాయి. బుధవారం ఉదయానికి డివిజన్‌లోని సీతారామపురంమండలంలో 5.2మిల్లీమీటర్లు, ఉదయగిరి మండలంలో 31.4మి.మీ, ఆత్మకూరులో 5.4మి.మీ, మర్రిపాడులో 16.8మి.మీ, ఏఎస్‌పేటలో 10.4మి.మీ, సంగంలో 4.4మి.మీ, చేజర్లలో 10.2మి.మీ, అనంతసాగరంలో 9.4మి.మీ, కలువాయిలో 8.4మి.మీల వర్షపాతం మాత్రమే నమోదైంది. కాగా ఈ వర్షం మెట్ట ప్రాంత రైతులకు సంతోషం కలిగించిందని భావిస్తుండగా ప్రధానంగా ఈప్రాంతంలో వర్జీనియా పొగాకు రైతులు మరింతగా హర్షం వ్యక్తం చేస్తూ పొగాకునాట్లకు మంచిఅనువైనఅదునుగా భావిస్తూ సంతోషపడుతున్నారు. . పొగాకు నాట్లుకు ఈ వర్షం అనువుగా ఉందని, ట్యాంకులతో నీరుతోలుకునే పరిస్థితి లేకుండా నాట్లు వేసుకోగలుగుతున్నామని, ఈనాట్లు అనుకూలమేకాక వ్యయం తగ్గుతుందని పొగాకు రైతులు చెబుతున్నారు. ఇంకా మరో రెండు రోజులు భారీ వర్షాలు అని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండడంతో సాధారణ జనజీవనం అసౌకర్యంగా ఉంటుందని, తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సమస్యలు తలెత్తగలవని, వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందని, దోమలు పెరగగలవని భావిస్తూ కొందరు మాత్రం ఆందోళన చెందుతున్నారు.

# తాగునీటి పథకాలకు 80 కోట్ల నిధులు



## మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్నీ గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించుటకు 193 పనులకు 80 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి తెలిపారు.బుధవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు పంచాయతీ పరిధిలో 8వ రోజు శ్రీనివాసపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్నీ గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి సదుపాయం కల్పించుటకు 193 పనులకు 80 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల్లో సమగ్రంగా ప్రజలకు అవసరమైన త్రాగునీరు, సాగునీరు, విద్యుత్, రోడ్లు, సైడు కాలువలు తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సుబ్బారాయుడు, జడ్పిటిసీ తెనాలి నిర్మలమ్మ, తహశీల్దార్ ప్రసాద్, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయంగా భూ సర్వే: సీఎం జగన్



నెల్లూరు మేజర్ న్యూస్ శ్రీకాకుళం: రాజకీయమంటే జవాబుదారీతనం.. ప్రజలకు మంచి చేస్తేనే ఎవరినైనా ఆదరిస్తారనే మెసేజ్ పోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.ఆధునిక డిజిటల్ రెవెన్యూ రికార్డులు సిద్ధమైన గ్రామాల్లో రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బుధవారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ...అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయంగా భూసర్వే చేపడుతున్నాం. 17వేలకు పైగా రెవిన్యూ గ్రామాల్లో భూములు సర్వే చేస్తున్నాం. రెండేళ్ల కొంద గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించాం. తొలిదశలో రెండు వేల రెవిన్యూ గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన జరిగాయి. 7,92,238 మంది రైతులకు భూహక్కు పత్రాలు అందించాం. ఫిబ్రవరిలో రెండో దశలో 4వేల గ్రామాల్లో సర్వే. మే 2023 కల్లా 6వేల గ్రామాల్లో భూహక్కు పత్రాలు. ఆగస్ట్, 2023 కల్లా 9వేల గ్రామాల్లో సర్వే పూర్తి అవుతుందని సీఎం జగన్ తెలిపారు.



నెల్లూరు మేజర్ న్యూస్ నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ జేమ్స్ గార్డెన్, వెంకటరామపురం, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ లిగడప గడపకు మన ప్రభుత్వంను బుధవారం నిర్వహించారు, ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక ప్రాంతంలో డ్రైన్లు, రోడ్లు సమస్యలను త్వరగా పూర్తి చేసి, ట్రాఫిక్ కి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముదిరెడ్డి వేదవతి సుబ్బారెడ్డి, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఓట్లపై అనుమానాలు



నెల్లూరు మేజర్ న్యూస్ తూర్పు రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి చివరి ఐదు రోజుల్లో దరఖాస్తు చేసిన రెండు లక్షల ఓట్లపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సూర్య నారాయణ రాజు పేర్కొన్నారు నెల్లూరు నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అధికార పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అనేక అక్రమాలకు పాల్పడుతోందని దొంగ ఓట్లను నమోదు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.






## చినుకు పడితే చిత్తడే

## బాలాయపల్లి మండలం రెవెన్యూ కార్యాలయం దుస్థితి

బాలయ్యపల్లి సూర్య మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా బాలాయపల్లి మండల రెవెన్యూ కేంద్రం లో కొద్దిపాటి వర్షాలకే రోడ్డు చిత్తడిగా మారడం తోటి మండల రెవెన్యూ కేంద్రానికి వస్తున్నటువంటి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బాలాయపల్లి మండల కేంద్రంలో కూడా రోడ్ల దుస్థితి ఈ విధంగా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎలా ఉంటుందో ఊహించలేని పరిస్థితి అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన రెవిన్యూ కార్యాలయము ఈ దుస్థితి ఉంటే మిగతా గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు ఏమిటని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు పాలకులు స్పందించి బాలాయపల్లి మండల రెవెన్యూ కేంద్రం వద్ద ఉన్న ఈ దుస్థితిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని కలిసిన పేర్నాటి.



తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ అటవీ, ఇంధనం, భూగర్భ గనులశాఖ మంత్రివర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారిని తిరుపతిలోని ఆయన నివాసంలో కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ?? తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అత్యధికంగా ఓట్లు నమోదు చేయించేందుకు కృషి చేసిన పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి కొన్ని దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, ఇవన్నీ కూడా డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికెట్ సరిగా అప్లోడ్ చేయక పోవడం వలన, అడ్రస్ తప్పుగా పొందుపరచడం వల్ల తిరస్కరించబడ్డాయని, వీటన్నింటిమీద దృష్టి పెట్టి సరైన పత్రాలు అందించి మరలా దరఖాస్తు చేసే అవకాశం వచ్చే నెల డిసెంబర్ 9వ తేదీ వరకు ఉందని, అదేవిధంగా మొదటి విడతలో ఓట్ల నమోదు చేసుకొని వాళ్ళు కొత్తగా ఈరోజు నుంచి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని మంత్రి గారికి ఎమ్మెల్సీ అభ్యర్థి తెలిపారు.

# నెల్లూరు సిటీ ప్రజల అపూర్వ ఆదరణతో 190 రోజులు పూర్తైన పవనన్న ప్రజాబాట



నెల్లూరు మేజర్ న్యూస్ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 191వ రోజున 42వ డివిజన్ కోటమిట్ట మెక్లిన్స్ రోడ్డు ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజల అపూర్వ ఆదరణతో నిరాటంకంగా, నిర్విరామంగా పవనన్న ప్రజాబాట 190 రోజులు పూర్తి చేసుకుందన్నారు. మరో 10 రోజుల్లో 200 రోజుల మైలురాయికి చేరనుందని, 200వ రోజు వేడుకలో జనసేన పార్టీ శ్రేణులు విశేషంగా పాల్గొనాలని, కార్యక్రమ వివరాలను త్వరలో తెలుపుతామని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి పట్ల ప్రజలు పెట్టుకున్న ఆశలకు అద్దం పట్టేలా పవనన్న ప్రజాబాట కార్యక్రమం జరుగుతోందని, పవనన్నని ముఖ్యమంత్రిగా చేసుకునే యజ్ఞంలో ఈ తొలి అడుగుని అందరూ ఆదరిస్తున్నారని, ప్రజల ఆశీస్సులతో రెట్టించిన ఉత్సాహంతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా విస్మరించకుండా పవనన్న ప్రజాబాట చేపడుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి నగరంలో 30 పోలీసు యాక్ట్ , సెక్షన్ 144 సి ఆర్ పి సి అమలు.

### నిబందలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం ఎస్పీకె పరమేశ్వర్ రెడ్డి



తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్నవంబర్ 30 వరకు తిరుపతి నగరంలో 30 పోలీస్ యాక్ట్ అమలు పరుస్తున్నామని పోలీస్ వారి అనుమతి లేనిది సభలు సమావేశాలు, గుంపులు గుంపులుగా గుమిగుడటం మొదలగు వాటికి అనుమతి లేదు జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపియస్ , ఆదేశాల మేరకు ఈస్ట్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారుతిరుపతి నగరంలో నవంబర్ నెలాఖరు వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, 30 పోలీస్ యాక్ట్ అమలు లో ఉండగా బహిరంగ ప్రదేశాలలో సభలు, సమావేశాలు లేదా ర్యాలీలు నిర్వహించదలిచిన వారు వ్రాతపూర్వకంగా సంభందిత పోలీసు అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు.అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నా లు లేదా ర్యాలీలు నిర్వహిస్తే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు నగరంలో 30 పోలీసు యాక్ట్ నిషేధాజ్ఞలు అమలు ఉంటుందని కావున ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండకూడదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ర్యాలీలు,సమావేశాలు, గుంపులు గుంపులుగా గుమిగుడటం డప్పులు వాయించడం, పెద్ద శబ్దాలు,భాణ సంచా పేల్చడం వంటివి కూడా నిషేధించడం జరిగిందని, రాజకీయ పక్షాలు, ప్రజలు పోలీసు శాఖ కు సహకరించాలని ఈస్ట్ మరియు వేస్ట్ సబ్ డివిజన్ పరిధిలో ఈ ఆక్ట్ అమలవుతుందనీ ఈస్ట్ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## నెల్లూరు ఏఎస్పి చౌడేశ్వరికి ఎస్పీగా పదోన్నతి



నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )నెల్లూరు జిల్లా ( క్రైమ్ ) ఏఎస్పీగా పనిచేస్తున్న కే చౌడేశ్వరి నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ ఉన్నతాధికారులు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 21 మంది ఏఎస్పీలకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్ కుమార్ గుప్త ఉత్తర్వులు ఇచ్చారు. చౌడేశ్వరిని అనంతపురం ఎస్ఆర్పీ కి బదిలీ చేసారు.

# గ్రామీణ ప్రాంతంలో పేరుకుపోయిన పారిశుధ్యం



### పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీలు

### పంచాయితీ పాలకులు,

### అధికంగా ఉన్న లార్వా క్రీములు తో

### అల్లాడుతున్న మండల ప్రజలు,

### సీజనల్ వ్యాధులు దోమలతో భయాందోళనలో

### గ్రామస్తులు,

తిరుపతి జిల్లా పెళ్ళకూరు సూర్య మేజర్ న్యూస్ పెళ్లకూరు మండలంలో కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతంలో వీధులకు ఇరుపక్కల చెత్త కుప్పలు పేడ దిబ్బలు ఉండటంవల్ల వర్షానికి రొచ్చు రొచ్చు గా దర్శనమిస్తూ దోమలు లార్వాలు విపరీతంగా గ్రామీణ ప్రాంతంలో పెరిగిపోతున్నాయి లార్వా క్రిములు అధికంగా ఉండటం వల్ల డెంగ్యూ జ్వరాలు. టైఫాయిడ్. విష జ్వరాలు ఎక్కడ ఎక్కువగా సోకుతాయి అని మండల గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు సేకరించిన వివరాల మేరకు మండలంలో కొన్ని గ్రామంలో ఉన్న వీధులు ఇరుపక్కల పేడ దెబ్బలు చెత్త కుప్పలు దర్శనమిస్తూ వీధులకు ఇరుపక్కల రొచ్చు రొచ్చు గా దర్శనమిస్తూ ఈగలు దోమలు లార్వాలు ఈ మురికి నీటిలో నిల్వ చేరుకొని ఉన్నాయి సాయంత్రం ఐదు గంటలు దాటితే చాలు ఇళ్లల్లో దోమలతో పలు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు, సంబంధిత పంచాయతీ సెక్రెటరీలు, పంచాయితీ పాలకులు, కన్నెత్తి కూడా చూడటం లేదు, కనీసం వీధులలో క్లోరినేషన్ కూడా చల్లడం లేదు అని మండల ప్రజలు వాపోతున్నారు ఆ బురదలోనే వీధి కొళాయిలు ఉండడంతో ఆ ప్రదేశంలో లార్వా క్రిములు ఉండడంతో ఆ నీటిని ఇంటికి తీసుకెళ్లి త్రాగడం వల్ల సీజనల్ వ్యాధులు జ్వరాలు డెంగ్యూ మలేరియా మొదలగు సీజనల్ వ్యాధులు ఎక్కడ సోకుతాయి అని గ్రామప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, వాటిని అరికట్టేందుకు గ్రామాలలో క్లోరినేషన్ లార్వా క్రిమి నశించేఎందుకు మందులను పిచికారి చేస్తే దోమలు లార్వా క్రీములు నశించిపోతాయి సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ఉండటం జరుగుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతంలో క్లోరినేషన్ లార్వాక్రిమి నశించిపోయే మందులు పిచికారి చేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు ఇప్పటికే కురుస్తున్న వర్షానికి ప్రతి గ్రామంలో దోమలతో పలు ఇబ్బందులు పడుతూ ఉన్నారు పంచాయితీ పాలకులు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి గ్రామీణ ప్రాంతంలో దోమలను లార్వా క్రిములను నశింపచేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు, మండలంలో ఉన్న సెక్రెటరీలు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల గ్రామ ప్రజలు వాపోతున్నారు,

## ముడివర్తి ఇసుక రీచ్ విషయం లో జాయింట్ కలెక్టర్ కుర్మానంద్ ని కలిసిన పోలంరెడ్డి దినేష్ రెడ్డి

### వెంటనే స్పందించిన కలెక్టర్ఎం. ఆర్. ఓ కి ఆదేశాలు జారీ

**నెల్లూరు మేజర్ న్యూస్** విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక మైనింగ్ ఆపాలని ముడివర్ధి గ్రామ తెలుగుదేశం నాయకులు ఇమామ్ భాషా గారి ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పోలీసులు మరియు అధికారులు అనుసరించిన విధానం గురుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా గురుంచి జాయింట్ కలెక్టర్ కుర్మానంధ్ గారికి వినతి పత్రాన్ని అందించిన కోవూరు నియజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ముదివర్తి గ్రామానికి పెన్నానది మధ్యలో రక్షణ గా ఉన్న తాటిచెట్ల దిబ్బను అక్రమంగా ఇసుక కోసం తవ్వేస్తే ముధివర్తి గ్రామం పూర్తిగా మునిగిపోయే అవకాశం ఉంది అని మరియు పేద ప్రజల డి.ఫారం పట్టాలు ఉన్న భూములను సైతం తవ్వేస్తు వారిని నాశనం చేస్తున్నారని ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని కలెక్టర్ గారికి తెలియచేశారు.వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ గారు విడవలూరు మండల తహశీల్దార్ తో టెలీఫోన్ ద్వారా సంప్రదించి విషయం తెలుసుకుని వెంటనే ఆవాహనాలను సీజ్



చేయమని అక్కడ అధికారులను పర్యవేక్షణకు పెట్టమని ఆదేశించారుఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి చేముకుల కృష్ణ చైతన్య, పార్లమెంట్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ భాషా ,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

### శ్రీ సుందరేశ్వర స్వామికి కార్తీకదీపాల ఉద్వాసన, ధ్వజస్తంభ, అవరోధనా పూజా కార్యక్రమం.

నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్.నెల్లూరు నగరంలోని వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలోని శ్రీ సుందరేశ్వర దేవస్థానం నందు సాయంత్రం 6 గంటలకు కార్తీకదీపాల ఉద్వాసన, ధ్వజస్తంభ కార్తీకదీప అవరోధనా పూజా కార్యక్రమం జరిగింది. అనంతరం పోలి స్వర్గ దీపోత్సవం ఓలలాడింపు కార్యక్రమం ఈ సంవత్సరం ప్రత్యేకంగా ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కోటంరెడ్డి సుజితమ్మ చే ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

